రాగం : తాళం : గానం :

రచన : ఓలేటి పార్వతీశం సంగీతం : కె. రామాచారి

## 26. ఆడుకుంటు

ప || ఆడుకుంటు పాడుకుంటు విశ్వమంత తిరుగుదాం

శాంతిజ్యోతి చేత బట్టి చీకటులను తరుముదాం

భువనమంత పంచుదాం పసిడి వెలుగు కాంతి

పుడమి జనులు ఒకటైతే మనకు శాంతి శాంతి

శాంతి శాంతి శాంతి...... || ఆడుకుంటు ||

చ ||1 దేశమనీ..... భాషలనీ.....

దేశమని, భాషలని తేడాలిక వద్దు

రాష్ట్రమని ప్రాంతమని సరిహద్దులు వద్దు

రేకులన్ని ఉన్నపుడే ముద్దులొలుకు పువ్వులు

మనమంతా కలిసుంటే జగమంతా నవ్వులు || ఆడుకుంటు ||

చ ||2 కల్లాకపటం ఎరుగం అంతా పసివాళ్ళం

ఎల్లలన్ని చెరిపేస్తా మేము పనివాళ్ళం

చేయి చేయి చేర్చి రాయి రాయి పేర్చి

కట్టేస్తాం హృదయంలో పాలరాతి కోవెల

నిలబెడతాం దేవతగా శాంతిని ఆ లోపల

శాంతి శాంతి శాంతి... || ఆడుకుంటు ||

LITTLE MUSICIANS ACADEMY
LMA
INDIA
Since 1999